

# ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు ప్రారంభం

కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)

యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్ ఆధ్వర్యంలో కె. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) చేతుల మీదుగా 46 వ బ్యాచ్ సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమములో శ్రీ కె. శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) మాట్లాడుతూ.. సెక్యూరిటీ విభాగము అంటేనే ఆర్మీ, పోలీసు విభాగాలలాగా మంచి యూనిఫాం విభాగమని, సెక్యూరిటీ సిబ్బంది అందరూ పి. టి, డ్రిల్ చేస్తూ పూర్తి ఆరోగ్యంతో జీవనాన్ని గడపాలని, మంచి ఆరోగ్యవంతమైన వ్యక్తి ఆలోచనలు మాత్రమే ఆరోగ్యవంతంగా ఉంటాయని, శిక్షణ అనేది ప్రతి ఒక్కరికి అవసరమని, మన ఉద్యోగ నిర్వహణలో మనకు కంపెనీకి సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన ఉండాలని, అప్పుడు మాత్రమే మనం ఏ పని చేయాలి? ఏది చేయకూడదు అనే విషయాలపై అవగాహన కలుగుతుందని, ఏది చేస్తే మిస్-కాండక్ట్ అవుతుందనే విషయాలను తెలుసుకొని అటువంటి చర్యలకు పాలుపడరాదని, తర్ఫీదు పొందిన ఉద్యోగి మాత్రమే తన విధులను సమర్ధవంతంగా నిర్వహించగలుగుతాడని, కంపెనీలోని అన్నీ మెయిన్ గేట్ల వద్ద, సి. యస్. పి. వే్బ్రిడ్జిల వద్ద, కంపెనీ తరపున నిర్వహించే సామాజిక కార్యక్రమాలలో ట్రాఫిక్ కంట్రోల్ అనేది అవసరమవుతుందని తెలిపారు. యండి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ లో శిక్షణ ఇవ్వడం ఇది 46 వ బ్యాచ్ అని, ఈ శిక్షణ కార్యక్రమములో మోటార్ వెహికిల్ విభాగము, పోలీసు విభాగాల నుండి అనుభవజ్ఞులైన సిబ్బందిచే బోధనాతరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కె, సత్యనారాయణ, ట్రైనింగ్ ఇన్స్ పెక్టర్ వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమములో డ్రిల్ మరియు పి. టి. ఇన్స్ పెక్టర్లు, అన్నీ ఏరియాల సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వక్త శిక్షణా తరగతులు



కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)

డిగ్రీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 14, 15 తేదీల్లో ఉచిత వక్త శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు స్టెప్ ప్రిన్సిపాల్, తెలంగాణ సమన్వయకర్త డా.బి.కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆవరించిన ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి, తద్వారా వారు అనుకున్న లక్ష్యాలకు చేర్చడానికి ఈ వక్తా శిక్షణా తరగతులు ఎంతో ఉపయుక్తం కాగలవని ఆయన తెలిపారు. కాగా ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనే విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి లతోపాటు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. తరగతులు గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న శ్రీ రంగారావు - సావిత్రమ్మ ధ్యాన కేంద్రంలో జరుగుతాయని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హౌ టు ఓవర్ కమ్ స్టేజి ఫియర్, కంటెంట్ ప్రిపరేషన్, బాడీ లాంగ్వేజ్, వాయిస్ మోడ్యులేషన్, గోల్ సెట్టింగ్, ఫస్ట్ స్పీచ్ ప్రిపరేషన్, నవరసాలు, ఎథిక్స్ ఆఫ్ స్పీకర్ అనే అంశాలను "స్టెప్" (స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్) నిర్వాహకులు, ప్రముఖ సైకాలజిస్ట్, డాక్టర్. ప్రత్యూష సుబ్బారావు, ప్రముఖ ప్రొఫెసర్ అరవింద్ తదితరులు బోధిస్తారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 9963188715, 8367073223 నెంబర్లకు ఫోన్ చేసి, పేరు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకం..





• అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ యాసకు కాళోజీ నారాయణరావు చేసిన సేవలు కొనియాడారు. 'హింస తప్పు, రాజ్యహింస మరీ తప్పు' అంటూ 'సామాన్యుడే నా దేవుడు' అని ప్రకటించిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా 1958 నుంచి 1960 వరకు పనిచేశారని, రెండేండ్లు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా కొనసాగారని అన్నారు. కాళోజీ 'ఆంధ్ర సారస్వత పరిషత్' వ్యవస్థాపక సభ్యుడుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీలో సభ్యుడుగాను పనిచేశారని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగానూ, 1957%-%-61 కాలంలో గ్లోసరీ కమిటీ సభ్యుడిగానూ ఉన్నారని చెప్పారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావుపై పోటీ చేసి ఓడిపోయారని గుర్తుకు చేశారు. ప్రజాపక్షంగా నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, పరిపాలన అధికారి గన్యా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, డి సి ఓ సయ్యద్ హుర్షీద్, ఉప కోశాధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిపార్ట్మెంటల్ క్రీడలు ప్రారంభం

**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**




కార్పోరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సర వార్షిక క్రీడలను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిఎం (సెక్యూరిటీ) కె.శ్రీనివాస రావు అధ్యక్షునిగా, ముఖ్య అతిథిగా జిఎం(పర్సనల్) పి .సామ్యూల్ సుధాకర్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్ లతో కోచింగ్ క్యాంప్ లను నిర్వహిస్తు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. లేడీస్ క్లబ్ నందు ఇండోర్ ఆటలయిన చేస్, బిలియర్డ్స్, టేబుల్ టెన్నిస్, టేబుల్ హకీ లాంటి వినూత్న ఆటల ను ప్రోత్సహించటం ద్వారా మహిళా ఉద్యోగులలో పాటు ఉద్యోగుల మహిళా కుటుంబసభ్యులు కూడా ఆకర్షితులై వారు కుటుంబ బాధ్యతలతో పాటు క్రీడలను కూడా వారి దైనందిన జీవితం లో ఒక భాగం చేసుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి ఆట గా వాలీబాల్ మ్యాచ్ ను హెడ్డాఫీస్ వర్సెస్ ఎస్%డ%పిసి డిపార్ట్ మెంట్ జట్ల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి. సామ్యూల్



సుధాకర్, జిఎం(సెక్యూరిటీ) కే.శ్రీనివాస రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రతినిధి ఆర్. కేశవ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) ప్రతినిధి పి.నితిన్ కుమార్, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్ టి యు సి) ప్రతినిధి సిహెచ్. మహేష్ , కమ్యునికేషన్ అండ్ హనరరీ సెక్రటరీ టి. శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ ఏవి.రమేశ్, వాలీబాల్ కెప్టెన్ రాజ శేఖర్, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేస్తున్న మట్టి మొక్కగణపతి

- వినూత్న ఆలోచన చేసిన మొక్కల రాజశేఖర్
- భక్తి భావాన్ని పెంచుతూనే పర్యావరణ పరిరక్షణకు కృషి
- ప్రతి ఒక్కరూ పాటిస్తే మేలు జరుగుతుందని పిలుపు..

**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**

వినాయక చవితి పండుగ అంటే ఆ సందడి.. ఉత్సాహం.. నవ రాత్రుల పూజల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పెద్ద పెద్ద విభిన్న ఆకారాల్లో.. ఆకర్షణీయమైన రంగురంగులతో... బొజ్జ గణపయ్య మండపాల్లో కొలువుదీరి భక్తుల పూజలు అందుకోవడం మనం చూస్తుంటాం. కానీ వీటి వలన ప్రకృతి ఎంతో కలుషితమవుతుందని, పర్యావరణ పరిరక్షణకు మేలు చేసేలా వినూత్న ఆలోచనకు తెర తీశాడు మన ప్రకృతి ప్రేమికుడు, ప్రకృతి హరిత దీక్ష %డ% గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్ వ్యవస్థాపకులు, సింగరేణియన్ కొట్టూరు. నుర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే...ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాల మూలంగా పర్యావరణ వ్యవస్థ ఎంతో కలుషితం అవుతుందని, అలా కాకుండా పర్యావరణానికి మేలు చేసేలా మట్టి మొక్క గణపతిని తయారు చేసి పూజించడం ద్వారా ఆ విగ్రహాన్ని రక్షణ ప్రదేశంలో నాటి సంరక్షిస్తే రాబోయే తరాలకు మేలు జరుగుతుందని మొక్కల రాజశేఖర్ కోరారు. ఈ వినాయక చవితికి గణపతి పూజలో కనీసం ఏదైనా ఒక మొక్కను కూడా పెట్టాలని, పూజలు తర్వాత ఈ మొక్కను రక్షణ ప్రదేశాలలో నాటండి పర్యావరణాన్ని రక్షించాలని. మట్టి మొక్క గణపతిని పూజించి నాటడం ద్వారా ఎంతో మేలు కలుగుతుందని తెలియజేశారు. కాగా మొక్కల రాజశేఖర్ తయారు చేసిన మట్టి మొక్క గణపతి పలువురిని ఆలోచింపజేసింది.




# అధిక వర్షాలు దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

- టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ

**కొత్తగూడెం సెప్టెంబర్ 9 కెరటం ప్రతినిధి**



గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ సూచించారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున భారీ వర్షాల నేపథ్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు. గ్రామాలలో పాత ఇండ్లు,గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి,గోరువెచ్చనినీటిని తాగండి, నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించకండి అని తెలిపారు. సీజన్ వ్యాధులు సోకకుండా చూసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ కోరారు.

# పేదలకు ఏకష్టం వచ్చినా ఆదుకుంటాం




- వరద బాధితుల కష్టాలు తీరేవరకు వెన్నంటే ఉంటాం.
- ముంపుసమస్య శాశ్వతపరిస్కారంకోసం కార్యాచరణ.
- ఎమ్మెల్యే కూనంనేని సూచనమేరకు సాయం అందిస్తున్నాం.
- స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతలు సేవాదృకపడంతో స్పందించాలి.
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- ఉలవనూర్ కిన్నెరసాని ముంపుబాధితులకు సీపీఐ ఆధ్వర్యంలో వితరణ.
- రూ.2లక్షల విలువచేసే నిత్యావసరాలు పంపిణి చేసిన నేతలు.

**పాల్వంచ(రూరల్), సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**

పేదలకు ఏ కష్టం వచ్చినా సిపిఐగా ఆదుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో 60 కుటుంబాలు వరద వంపుకు గురికాగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనలతో రూ.2లక్షల విలువ చేసే నిత్యవసర వస్తువులు దుస్తులు సిపిఐ ఆధ్వర్యంలో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాలలో బాధితులకు సోమవారం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలు తీరేంతవరకు వెన్నంటే ఉంటామని ప్రజలకు భరోసా కల్పించారు. స్థానిక శాసనసభ్యులు కూనం నేని ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించారని అతి త్వరలో భద్రత పనులు మొదలవుతాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో వరదలు కారణంగా 60 కుటుంబాలు సర్వం కోల్పోయారని వారిని ఆదుకోవటానికి స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతలు సేవా దృక్పథంతో స్పందించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వి పద్మజ, నాయకులు ముత్యాల కిరణ్ కుమార్, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, వైస్ గిరి, ఉప్పుశెట్టి రాకేష్, బుక్య విజయ్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, సత్యనారయణ, అప్పారావు, ఖాసీం, పురుషోత్తం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**




**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**

ప్రస్తుత వర్షాకాల సీజన్లో వస్తున్న విష జ్వరాల నుండి ఏజెన్సీ ప్రజలను కాపాడటానికి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన టౌన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాల కొరత డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని ఓవైపు జ్వరం ఇతర అనారోగ్య కారణాలతో ప్రజలు హాస్పిటల్ కి వస్తే మెరుగైన వైద్య సదుపాయం లేక ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లడం లేదా ఆర్థిక స్తోమత లేక ఖమ్మం వరంగల్ లాంటి సుదూర ప్రాంతాలకు ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్య సదుపాయం కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సౌకర్యాల కొరతను అదునుగా భావించి ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీనివలన ప్రజలపై ఆర్థిక భారం ఎక్కువ అవుతుందని ఆరోగ్యం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అందుకని ప్రభుత్వం తక్షణమే స్పందించి జిల్లా కేంద్రంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలు పరిష్కరించి డాక్టర్ల కొరత డ్రైనేజీ మంచినీరు టాయిలెట్లు ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వంటి జ్వరాలు వస్తున్నాయని ఈ జ్వరాలకు సంబంధించిన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రులు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే వార్డుల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక సదుపాయాలు కల్పన కొరకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న, సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, నందిపాటి రమేష్, ఆవుల శ్రీరాములు, ఆలేటి శ్రీను, ప్రమోద్, వందన, శివ, నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి

**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**



చావు, పుట్టుకలు కాకుండా బ్రతుకునంతా తెలంగాణాకు ధారపోసిన వైతాళికుడు కాళోజి అని గ్రంధపాలకురాలు జి మణిమృధుల అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఆవరణలో కాళోజీ నారాయణ రావు 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాళోజీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకవడం ఆనందంగా ఉందన్నారు. కాళోజీ తెలంగాణ ఉధ్యమాల ప్రతిధ్వని, రాజీకయ, సాంఘీక చైతన్యాల సమాహారం అని అన్నారు. నిజాం ధమననీతిని, నిరంకుశత్వాన్ని, అరాచక పాలనకు వ్యతిరేకంగా కలాన్ని ఎత్తారని చెప్పారు. ఆయన రచనలు ప్రజలను చైతన్య పరిచాయని, అన్యాయాలు, అక్రమాలకు ఎదురుతిరిగే బాటను నేర్పించాయని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమ కారునిగా జాతికి ఎనలేని సేవలు చేశారని చెప్పారు. కాళోజి రచనలకు 1992లో దేశ రెండవ అత్యున్నత పౌరపురస్కారం పద్మవిభూషణ్ దక్కిందని చెప్పారు. ఆయన పేరిట వరంగల్లో ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని, హన్మకొండలో కళాక్షేత్రాన్ని నిర్మించారని అన్నారు. కాళోజీ చూపిన మార్గాన నడుచుకోవడమే. ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సూచించారు. గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకునూరు మురళిని సత్కరించిన మద్దెల

**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం ముద్దుబిడ్డగా ఒక సామాన్య దళిత కుటుంబంలో, సింగరేణి కార్మికుడి కుటుంబంలో జన్మించి, అంకితభావం కృషి దీక్ష దక్షతలు, కటోర పరిశ్రమతో అంచలంచలుగా ఎదిగి,దేశంలోనే అత్యుత్తమ సర్వీస్ అయిన ఐఏఎస్ లో సెలెక్ట్ అయి, అంచలంచెలుగా వివిధ రంగాలలో ఎదిగి విశిష్ట సేవలు అందించి, సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ గాజయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా ఆకునూరి మురళి తనదైన విశిష్టమైన సేవ శైలితో అన్ని రంగాలలో తన ముద్రను వేసి, ఇప్పుడు నూతనంగా తెలంగాణ రాష్ట్రానికి విద్యా కమిషన్ చైర్మన్ గా నియమితులు కావడం, యావత్ దళిత జాతికి తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, వారు నాకు అత్యంత సన్నిహితులు మరియు సమీప బంధువు అని, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు, సమాజసేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు.

నూతనంగా తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ గా నియమితులైన ఆకునూరి మురళి ఐఏఎస్ ని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఇటీవల హైదరాబాద్ లోని, ఐఏఎస్ అధికారుల విశ్రాంతి భవనంలో కలుసుకొని, పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ , సమర్థత, నీతి నిజాయితీ , యదార్థత ,నిబద్ధత ,నిక్కచ్చితత్వం, సేవా దృక్పథం గల ఆకునూరి మురళిని గత ప్రభుత్వం, గత పరిపాలకులు దళితుడని చెప్పి పక్కకు నెట్టి అన్యాయం చేశారని,కానీ నీతి నిజాయితీలకు, సమర్థతకు, నిక్కచ్చి తత్వానికి, ప్రతిభ పాటవాలకు పట్టం కట్టే ,మన తెలంగాణ రాష్ట్ర ఆదర్శ మరియు డైనమిక్ , అందరివాడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వారి మేధస్సును గుర్తించి, ప్రతిష్టాత్మక విద్యా కమిషన్ కు చైర్మన్ గా నియమించడం, మన ఉమ్మడి జిల్లాల మంత్రి , అభిమాన పాత్రులు, కృషివలుడు నిరంతర సేవా తత్పరుడు, అంబేద్కర్ ఆశయాల వారసుడు రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ మల్లు భట్టి విక్రమార్క, మన రెవెన్యూ మినిస్టర్, అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి, డైనమిక్ రెవెన్యూ మినిస్టర్ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజకీయాలలో భీష్మ పితామహుడు, అనుభవశాలినిరంతర సేవా తత్పరుడు మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకునూరి మురళిని ప్రోత్సహించి, సహకరించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలను తెలియజేశారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో శ్రీ ఆకునూరి మురళి ఐఏఎస్ , ఆచార్య డాక్టర్ మద్దెల శివకు మార్ లతోపాటు, ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్, నిరంతర సేవా తత్పరులు, మంచితనము మానవత్వం పరిమళించేదేవుడిచ్చిన తమ్ముడు డాక్టర్ కుసుమ భోగరాజు పాల్గొన్నారు. ఆకునూరి మురళికి ఈ ప్రతిష్టాత్మక పదవి పట్ల, వారి స్వయానా సోదరుడు ప్రముఖ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఆకునూరి కనకరాజుతో పాటు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులు, కవులు కళాకారులు, ఉమ్మడి జిల్లాల ప్రజలందరూ హర్షం ప్రకటించారు.

# ఉపాధ్యాయులు సమ సమాజ నిర్మాతలు..

**వివేకవర్ధిని వైద్యాసంస్థల చైర్మెన్‌లయన్ ఎం వి చౌదరి**





కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్

లయన్ ఎం వి. చౌదరి హాజరై మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి సమ సమాజాన్ని నిర్మించడంలో, బావి భారత పౌరులని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయులేనని అన్నారు. విశిష్ఠ అతిది కోనేరు ట్రస్ట్ చైర్మన్ లయన్ కొనేరు పూర్ణ చంద్ర రావు మట్లడుతూ.. స్వతంత్ర సంగ్రామం నుండి, మొన్నటి తెలంగాణ పోరాటం వరకు క్రియాశీలక పాత్ర పోషించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన చరిత్ర ఉపాధ్యాయులకు ఉందని. ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప రాజనీతి అజ్ఞుడని, ఉత్తమ ఉపాధ్యాయుడే ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతారని నమ్మిన సిద్ధాంతంతో ఉపాధ్యాయ వృత్తికి ఉన్న తెచ్చిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ అధ్యాపక వృత్తిలో ఉన్న ఎంతోమంది మహనీయులు భారతదేశ నికే వన్నెతెచ్చారని ముఖ్యంగా బాలగంగాధర్ తిలక్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ప్రొఫెసర్ జయశంకర్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ఉపాధ్యాయులు పనిచేయాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ లగడపాటి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశంలోనే విషయాలే కాకుండా సమాజంలో జరుగుతున్న మార్పుల పట్ల అవగాహన కల్పించాలని , స్వతంత్ర సంగ్రామంలో తమ ప్రాణాలని సైతం లెక్కచేయకుండా పోరాడిన జాతీయ నాయకుల చరిత్రను కూడా వివరించాలని వారి స్ఫూర్తితో విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడెం మండలము లోని 19 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో, 9 కాంప్లెక్స్ లో పనిచేస్తున్న 30 మంది ఉపాధ్యాయులను శాల్, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు మొరిశెట్ట్ మోహనరావు , చంద్ర మధు, కూర శ్రీధర్, కొయ్యాడ నగేష్, ఛందర్ రావు, కరేముల్లా , ఉపాధ్యాయులు జహంగీర్ షరీఫ్ ,నీరజ సీత , రాజయ్య, శ్రీనివాసరావు , కృష్ణయ్య, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి

**కొత్తగూడెం, సెప్టెంబరు09(కెరటం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమా చార శాఖల మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి ఆదే శానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరిగారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సభ్యులందరూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూణెం శ్రీనివాస్, మైనార్టీ కార్యదర్శి గౌస్ భాయ్, మాజీ సర్పంచ్ బండా వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, యాసారపు నరసిహరావు, రెడ్డి, మతిన్, భాస్క ర్, బాబ్జి, వజ్జ.చందు, దయ్యాల.సమ్మయ్య, కొంపెల్లి. వీరయ్య, ఉబ్బల.రాజు, అఖిల్, సంతు, సంజయ్ నగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.